Regd No. N. 44
M. 3813

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౫ ● హైదరాబాదు దక్కను ... తారణ సం. వైశాఖ శు. ౫ [౨౭-౪-౧౯౪౪] గురువారము ● సంచిక ౯౭

బాలికోన్నత పాఠశాలా వార్షికోత్సవము

శ్రీగద్వాల మహారాణీగారి అధ్యక్షతను

శుక్రవారం ౨౧ ఏప్రిల్ నాడు హైదరాబాదు నారాయణగూడలోని ఆంధ్రబాలికల ఉన్నత పాఠశాలయొక్క వార్షికోత్సవము గద్వాల సంస్థాన మహారాణిగారైన శ్రీమంతు మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మగారి యధ్యక్షతలో జరిగెను. పలువురు రాణీలు సభకు వచ్చిరి. వారికి ప్రత్యేకస్థలము నుంచెను. స్త్రీలకు ప్రత్యేకస్థల మేర్పాటయ్యెను. స్త్రీలసంఖ్యయే యెక్కువగానుండెను. పాఠశాల బాలికలు ఆహూతులగు పెద్దలను మంటపమందు నిలిపిరి. పురుషులలో ముఖ్యులు విద్యాధికారి అలీ అజంగారును, నవాబ్ దావూదుజంగుగారును ముఖ్యులు.

రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారు తెలుగులో మాట్లాడుచు శ్రీమతి మహారాణిగారిని అధ్యక్షపదవి నలంకరించుటకు కో రి. లక్ష్మీబాయిగారు ఆమోదించిరి. ఇద్దరు పాఠశాలా బాలికలు కరతాళధ్వనుల మధ్య అసీనులైయున్న శ్రీమంతు మహారాణీగారిని పుష్పహారాలంకృతులనుగా చేసిరి. తర్వాత పాఠశాలావర్గము పక్షాన శ్రీమాడపాటి హనుమంతరావుగారు శ్రీమహారాణీగారికి ఈక్రింది విధముగా సన్మానపత్రమును చదివి విన్నవించిరి.

ఆంధ్రలోకమునందంతటను ప్రతాపరుద్రుని కాలమునుండి ప్రఖ్యాతిగాంచియున్న ఆంధ్ర స్త్రీ విద్యాసంస్థ పక్షమున స్వాగతమొసగుచున్నాము.

తమరేలుచున్న గద్వాల, హైదరాబాదు రాజ్యములోని సంస్థానములలో నాయకమణి. పండిత పోషణమువలనను, వివిధ కళల ప్రోత్సహించుటవలనను, నిరంతర దానధర్మములవలనను గద్వాల సంస్థానాధీశులు చిరకాలమునుండి కీర్తి నొందియున్నారు అట్టి వారిపరంపరలో, ఈ కాలమున, కుశాగ్రమతులయ్యి, పరిపాలనాభారమునరయుదక్షతగ వహించి, పూర్వ సంప్రదాయముల నిర్వహించుటతోబాటు, నవీన సంస్కారణముల ప్రవేశపెట్టుచు, ప్రజారంజకముగ రాజ్యము నడుపుచున్న తమరు స్తుతిపాత్రులగుచున్నారు.

గడచిన పదునారు సంవత్సరములలో, ఆల్పారంభమునుండి ఉన్నత స్థితికివచ్చిన ఈసంస్థ, బాలికల విద్యాలయము. రాబోవు సంవత్సరము నుండి ప్రత్యేక ప్రారంభ విద్యాశాఖయు, ఉపాధ్యాయుల సిద్ధముచేయుటకు ట్రేనింగుశాఖయు, ప్రకృతిశాస్త్రశాఖయు నెలకొల్పవలయునని సంకల్పించియున్నాము పై ఉద్దేశములు నెరవేరుట తమవంటి ఉదారాధికారి ధాతృత్వముపైన నాధారపడియున్నది.

ఆటుతర్వాత పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు శ్రీహనుమంతరావు నాయుడుగారు పాఠశాలా నివేదికను ఇంగ్లీషులో చదివిరి. అందలి ముఖ్యవిషయములివి.. "పాఠశాలా పాలకవర్గములో కొత్తమార్పులు జరిగెను. నలుగురుస్త్రీలు సభ్యులుగా చేరిరి. కార్యదర్శి శ్రీ ఆర్. యల్. రెడ్డిగారైరి. బడిలో ఇప్పుడు ౪౩ బాలికలు చదువుచున్నారు. బడిపుస్తకాలయములో ౪౦౦౦ పుస్తకాలున్నవి. బాలికాసంఘముచర్చ సభలను జరుపుచున్నది. గైడ్ శాఖ కలదు. మాతృభారతి అను లిఖితపత్రిక నడుచుచున్నది. సర్కారువారు నెలకు ౧౦౦ రూ సహాయము అభించుచున్నది.

తర్వాత శ్రీమంతు మహారాణీగారి ప్రత్యుత్తరమును శ్రీరంగమ్మ ఓబల్ రెడ్డిగారు చదివిరి. అదిట్లుండెను. "మీరు నన్నుగూర్చి మాసంస్థానమును గూర్చి మాట్లాడిన ప్రశంసకు సంతోషించినాను మీ సేవకు సంతోషించినాను. మీ సేవ ప్రశంసింపదగినవి ఇట్టిసంస్థలు పెక్కు స్థాపన కావలెను. అందరునూ అభిమానము వహించుట ముఖ్యము. మీరు మొదలుపెట్టిన సంస్కారణములకు నేను శక్తికొలది సహాయముచేయగలను. మీసంస్థ నిత్యాభివృద్ధిని కోరుచున్నాను" తర్వాత ౧౦౦ బహుమతులు విద్యార్థినులకు పంచిపెట్టబడెను. ఆటుతర్వాత సాయంకాల ఉత్సవములో నిర్వహింపబడిన వారికాలు బాలికలు ప్రదర్శించిరి. ఒక బాలిక చక్కని నాట్యమును అభినయించెను. ఒక బాలిక ఇంగ్లీషు నాటకములోని ఒక విషయాన్ని ప్రదర్శించెను. కొందరు బాలికలు పాటలపాడిరి. కొందరు హాస్యములను ప్రదర్శించిరి. శకుంతలలోని ఒకరంగాన్ని సంస్కృతములో ప్రదర్శించిరి. ఈ వినోదాలలో ఉత్తములనని నిర్ణయింపబడిన బాలికలకు బహుమానాలిచ్చిరి. మాడపాటి హనుమంతరావుగారు కృతజ్ఞతలర్పించిరి.

ఆనాడు సభకుపూర్వము రెడ్డిబాలికల హాస్టలును శ్రీమంతు మహారాణీగారుదర్శించిరి. తర్వాత విద్యాశాఖాధికారగు శ్రీమహమ్మదు అజంగారు దానిని పరీక్షించి అన్నటిపద్ధతులను చాలా సంతోషించిరి. పై అంతస్తును ప్రభుత్వముతో కట్టుమువేసిన దిమీది దాని మొదట్టునము కట్టిన యొక్కవ్యయముగునో తెలుపవలసినదని శ్రీరాజాబహద్దరుగారిని కోరిరి. దానిని ప్రభుత్వసహాయముతో కట్టించుటయుత్తమని వాగ్దానముచేసిరి. రాత్రి పదిన్నరకు సభ ముగిసెను.

సికింద్రాబాదు ఆహారనిర్మిత శాఖాధికారులకు విజ్ఞప్తి

ఆసేతు హిమాచలపర్యంతము ధనధాన్యముల కాకరమై, సమస్తమోషధులను కృషిచేయు నీ పత్రహిందూదేశము నేటిపరిస్థితులబట్టి దనపుత్రపౌత్రాదులకు భుజించుటకు సరిపడసరిగిన ధాన్యాదులులేక, ధరించుటకు తగినవస్త్రములులేకుండుట విషాదకరము. ప్రాచీనమున, పాశ్చాత్యఆంగ్లకవి పుంగవుడగు "మిల్టన్" ప్రాక్ దేశము ధనవంతశోభాయమానమైనదిగవర్ణించుచు, ఆయు హిందూదేశ ధనసంపత్తిని పేర్కొని వర్ణించియుండెను. అట్టిపలుగడిత శోభాయమానమైన హిందూదేశము నేడు "... ..." యని కంటతడిపెట్టునిర్భాగ్య హృదయమునకు పాషాణహృదయమైనను, గరుగకుండునా!

గాఁద ప్ర రెండు సంవత్సరముల క్రిందట శ్రీ సర్కారువారు హస్తగుల గతమాకించి, "రాతమును" (రేషనింగు) అమలులోనికి దెచ్చిరి. ఈ బస్తీ మొఱ్రాపటు నిరుపమానమైనను, నిష్కళంకమైనదియయ్యు, యాహారసామగ్రియొక్క అవాలోచితవిజ్జన శ్రీ సర్కారువారి సముద్యమము నిష్ఫలితముగ జేసినది. ఈ యువాలోచితవిధానము యీ క్రిందివిధముగ కన్పట్టెడిని గవర్నమెంటు వారిచ్చు బత్తెపుచీటీలు భాగ్యవంతులనుగాని, బీదలనుగాని అంతగా బాధించుటలేదు. కాని జనసామాన్యమునకు ఆహారోపకరణము యీ బత్తెపుచీటీలు సంపాదించుటలో చాలా యిబ్బందులపాలు చేయుచున్నది. కడుబీదలు కడుభాగ్యవంతులుగాని మధ్యస్థులు ప్రస్తుతపరిస్థితులచే యెంతటినో నాదరించి పోషింపవలసి వచ్చుచున్నది. వీరి పరిస్థితియు అనాథవిధవలపరిస్థితియుదెలకింప మిక్కిలి విషాదకరము. వీరు బత్తెపుచీటీలకొరకు ఎండవాన నక రాతము కార్యాలయముకేగి. వాటిని సంపాదించుటలో పెక్కుయిబ్బందుల బడవలసి వచ్చుచున్నది. వారి యుదరపోషణార్థముపయుక్తమగు కాలమెంతయో వృథాపలుపవలసి వచ్చుచున్నది.

ఈ బత్తెపుచీటీలను సంపాదించిన పిదపరి. ఆహారసామగ్రిని జేకూర్చుటలో కష్టపడవలసి వచ్చుచున్నది. ఆహారపదార్థములు గాని వస్త్రములుగాని టోకుగా వ్యవహరించువర్తకులు తాము మ్మదలచుకొన్న ధరకు యిచ్చినగాని సామగ్రి తమవద్దలేదని కొంక్కచెప్పుచున్నారు. ఈధరకు నమ్మనిచ్చినప్పుడిది తమకు రసీదుపత్రము నిచ్చుటలేదు. రసీదుయిచ్చినచో వారు పెరవ్రాసి ...ను. ఈ నిబంధనలకు లోబడనేరి కావలసినవస్తువు తమవద్దలేదని బహిరంగముగ చాటుచున్నారు.

ఈ పైరెండు యిక్కట్టులలో ప్రథమయిక్కట్టునుశమింపచేయ ప్రతినిధియొరుచు పలుకబడిగలవారల నొకటనో యిద్దరినో యేర్పాటు ద్వారా బత్తెపుచీటీల ప్రభుకంపజేయుట. ప్రజాసేవ సముత్కృష్టసేవగా భావించు వీరు యుచితముగ పనిచేయుటను నామకీయము. శ్రీ సర్కారువారు ఈ రెండవ యిక్కట్టు సమపరిహారమునకుగాను పలుతావు లలో బత్తెపుచీటీల క్వచితముగ ప్రకాశించేయగలుగుదురు. రెండవయిక్కట్టును మాపు మాపుటలో శ్రీ సర్కారువారు యిదివరలోనే పెట్టిన వర్తకుల దుష్ప్రవర్తన నిర్మూలనమునిమ్ము ప్రకటించవలెను. ఇట్లు చేసిన పక్షమున ప్రజలకు సౌకర్యము కొంతవరకేర్పడునటు విస్సంశయము.

యస్. శ్యామరావు.

యుద్ధమింకా నడుస్తుంది

ఆస్ట్రేలియా వద్ద సేనాధి పతియు ప్రస్తుతము ప్రధానమంత్రిగాకూడ పనిచేస్తున్న "పోర్టుగారు యూరపులో రెండవ రంగమును స్థాపించబోతున్నారు గనుక పసిఫిక్ రంగములోకూడ కొన్ని ముఖ్యమైన యుద్ధాలు జరుగవచ్చు కనుక మనముంకా కొన్ని సంవత్సరాల దాకాయీయుద్ధము ఉంటుందని భావముతో ప్రయత్నాలు చేయవలసియుంటుందిఅనిరి.

నేపాల్ రాణీధర్మం

శ్రీ నేపాల్ మహారాణీగారు బొంబాయి అగ్ని ప్రమాదమున వల్లనష్టపడినవారి సహాయార్థమునుశ౧౦౦౦౦ విరాళమునుపంపవేసిరి.

మహాత్మా విదుర

నేటిరాత్రి

రాయల్ సినిమా
సుల్తాన్ బజారు

పాగ్నిస్
దుర్గాఖోటె
నాంపల్లి
మనోహర్
యశోధర
కట్జు
మొదలగువారు

భూమికా-
विष्णुपंत पागनीस
दुर्गाबाई खोटे
यशोधरा काटजू
महात्मा विदुर

బనారసు ముచ్చట

మొన్నటిరోజున ప్రక్కయింటిలో వివాహకార్యమైనది. బనారసు చీరెలు, తరహాతరహాలు బట్టలు తెచ్చినారు. చాలా బాగున్నవి, నేను చూచాను. కె. బాలరాజయ్య సికింద్రాబాదు దుకాణములో తెచ్చినారట. మనయింటిలో వివాహానికికూడా అక్కడనే కొందాము.

కె. బాలరాజయ్య

నెం 1..6। ఇత్తడి బొమ్మ వద్ద

జేమ్సు రోడ్డు సికిందరాబాదు

గోలకొండ పత్రిక

తారణ సం॥ వైశాఖ శు॥ ౫ గురువారము

ఎట్టుంటే తృప్తిపడుతారు

కొన్నిదినాల క్రిందట హైదరాబాదునగరములో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మజ్లిసువారి సభజరిగెను. ఒక సంవత్సరమునుండి ప్రభుత్వాజ్ఞచే బలవన్మౌన వ్రతమవలంబించిన మౌల్వీమహమ్మద్ బహదూర్ ఖాన్ గారు అందుమహోపన్యాసమును గావించిరి. అందు వారనేకవిషయాలు ప్రకటించి హైదరాబాదు రాజకీయవాతావరణములో తటాలున గొప్పమార్పు సంచలనాన్ని కలిగించిన వారైరి. వారు కష్టపడినట్లు పలుకన్న మౌల్వీ బహద్దూర్ గారు ఉపన్యాసాన్ని ఒకకొత్తగా సాధించిన సభారంగాలకు ముసల్మానులకు ఇస్లామునకు ఎంతవరకైనా నరకే తడకు శిరస్సున్నంతవరకు నైనా సరే త్యాగముచేయుదురని పలుకరు. వారు. ఇట్టివారి ఉపన్యాసములోని విశేషాలతో తెలుసుకొనుట అవసరము.

వారియుపన్యాసము మూలాలన కొన్నివిశేషాలు బయటపడినవి. అదొకటి వారికి ప్రభుత్వమువారు నాలుగు మారులు మంత్రిపదవి నర్పించిరట కాని నాలుగుమారులున్నూ వారు నసేమిరా అని అన్నారట. ౨౦౦౦ సం॥ల క్రిందట రోమనుసామ్రాజ్య ప్రభ్యను మౌల్వీగారు తలచుకొని మనకు జ్ఞాపకము చేయుచున్నారు. సీజరుకు కిరీటమియ్యబడగా ఆతడు ౨౦౦౦ సంవత్సరముల క్రిందట రోమకులయెదుట యిట్లుపన్యసించెను.

> "Yon all did see, that on the Lupercal
> I thrice presented him a kingly crown
> Which he did thrice refuse..."

" మీరంతా చూచినారు లుపర్కల్ పండుగనాడు నేను ఆతనికి మూడు మారులు కిరీటము సమర్పించితిని కాని వారు మూడుమారులు దానిని నిరాకరించిరి"

సీజరుకు మూడుమారులే అర్పించిరి. మౌల్వీగారికి నాలుగుమారులర్పించిరి. నాలుగుమారులున్నూ నిరాకరించిరి. వారు నిరాకరించినందువల్లనే ఆయన గొప్పవారనీ నీతి వారిని వారు గౌరవము తెలుపుకొన్నారు. ఇందులో క్షాత్రము తెలుపుతోనే కాని ప్రభుత్వమువారు నాలుగుమారులు సమర్పించుకొన్నదే కొంత ఆశ్చర్యము కలిగిస్తున్నదని హిందూసంఘమునకు ప్రధానపక్షనాయకులైన శ్రీ వినాయకరావుగారన్నారు. ప్రభుత్వపక్షము నచ్చని గానున్నది. ప్రభుత్వముకు మంత్రిపదవి పాతదే ఇచ్చేదే. పక్షముకు కొత్తదేమీలేదు అని ఇదివరనే ప్రభుత్వములో నవప్రధానామాత్యులు శ్రీ సర్ అక్బర్ హైదరీగారు చెప్పుకొనినది. మౌల్వీబహద్దురుఖాన్ గారు స్వప్రతిష్టకన్నా ఇస్లామునకు ముసల్మానుల కొరకే పనిచేయువారు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘముకొరకు పాటుపడుచున్నారు. అభివృద్ధికి పాటుపడుచున్నారు. యొక్క ప్రతిష్టనమ్మి ముసల్మానుల కొరకే పాటుపడుచున్నది. అట్టి నతసంఘముయొక్క— అట్టి మతనాయకునకు మంత్రిపదవి సమర్పించుకొనుటకై మతపాక్షికతను కోరదని ప్రధానామాత్యులచే ప్రకటితమైన మనప్రభుత్వము అత్యుత్సాహపడుటయేల? మౌల్వీగారు ఈ సందర్భములోని తమస్వీయచరిత్రలో యీసంఘటనమును ప్రకటించువరకు ఇత్తెహాదు సభ్యులకే సంగతి తెలియదు.

రెండవసంగతియేమనగా హిందువులున్నూ ముసల్మానులున్నూ మనసత్త్వాలతోన్నూ మధ్యనేర్పరచిన హిందువులు రాజులమీదను గౌరవము తగ్గుచున్నదని వారన్నారు. "హిందువులు రాజుపట్ల భక్తిని కలిగియుండవలెను. ప్రజలు రాజునకు దైవమని నమ్మి తారు" అని మౌల్వీగారన్నారు. మాకు మన్నించనిది. రాజు హిందువులు 'దేవుని అవతారము' అనకుండెదరని నమ్ముచున్నారు. "నావిష్ణుః పృథ్వీపతిః" అనియే వారన్నారు. అది వేదవాక్యము కాదు. రాజు ప్రజానురంజనముకొరకు ప్రజాసేవచే రూపవలెను. రంజించువాడు రాజు. రాజు భర్తవ్యనిర్వహణము ప్రజల సంరక్షణకు భర్తయైనవాడే. ప్రజలను దర్శించువాడు వేదరాజువంటివాడు. వేదమునందు, పురాణములందు, ఇతిహాసములందు, నవకులము, శిశుపాలుడు, జరాసంధుడు, కంసుడు మొదలగు రాజులను నిందించిన సంగతి మహాభారతాది ఇతిహాసములలోనే విదితము. మౌల్వీగారికేమి తెలుసు? ఖిలాఫత్ కే సర్వసామ్రాజ్యము (శిలాఫత్) ఒకటికాదు రెండుకాదు. ఉమైదువరకు స్థాపించి నిలిచినవి. అనేకమంది ఖలీఫాలు ప్రజాబాధ్యతలలోనే విభాజనమౌనులై యుంచినది. ఖుదాని కాలమునందు తర్వాతను ఇస్లాం బలిష్ఠరాజ్యముతో నుంచినది. మౌల్వీగారికి తెలుసునోలేదో. ఆట్టిఉండేవి. వేదాలకు ముఖ్యమతముగ ఉన్న రాజుల బ్రాహ్మణులతో వైరాగ్యము ప్రతిపాదనలు. రాజులనున్నూ వారలకు మేకాలనున్నూ వెన్నులుగా వర్ణింపబడిన ఆర్యపురాతన పవిత్రవిదేయ గ్రంథాలలో వైరాగ్యముల వర్ణన తేనేవారు. రాజులను ఆత్మ ప్రతిపాదించిన సాక్షాత్ దైవముగా ప్రతిష్ఠించి ఆరాధించుమని చెప్పుచున్నది? పూర్వకాలములో రాముడు కృష్ణుడు దేవుళ్లను రాజులేకుండెను. దేవతలను రాజులేకుండెను. ఆస్థానము వాల్మీకిగారి "నరాజకమునే ఈశ్వరో" అని రాజ సంహితలలో ఇట్లు వ్రాసియున్నారు. వారు ప్రజా దేవతలను రాజునందు ఆరోపించి ఆయనను పూజించవలెనని చెప్పినట్లు లేదు. వారిని అవతారమని చెప్పలేదు. "దేవుని అవతారము" అనియే వారన్నారు. హిందూరాజులను కొరకు "సర్వవిధములగు ధర్మాన్ని పరిపాలించవలసిన రాజు" దేవుని అంశమువంటివాడు అని కొందరు ఊహించుకొనిరి. రాజు హిందూరాజులమీద ఆవేశించిన వారు వారి కర్తవ్యములను గొప్పగా చెప్పి కూడా పెట్టిరి అనుచు లోకమునకు బోధించెను.

మండగాలు

సాహుకార్ల ప్రారంభయము

(క్ర-వి-) మహబూబునగరము ౧౮-౮-౪౮ సోమవారము రాత్రి ౧౧ గంటలకు సమయమునందు దాగివున్న బట్టులు... ఆయన వీధి అరియను తెరచి బొంబాయి ౩ గంటలకు బయలుదేరి హాజరీ ఇచ్చుకొని ఇవ్వవలసినదని సాహుకారుగారు చెప్పగా తొమ్మిది నెలలకు దారితీసిరి. ఆనాడు ఇట్టివి మొదలైనవి జరిగినవి. అప్పటినుండి విశేషముగ దొంగతనములు జరుగుచున్నవి. ఇది దొంగల మూకలచే జరుగుచున్న దారుణ కృత్యము. ఇక చెప్పుకొనుటకేమియు లేదు. పోలీసువారు పదకొండు మందిని పట్టుకొనిపోయినారు; ఇందులో మరికొందరు వారి స్థానిక జమిందారులు వీరితో చేరియున్నారు.

వీరినిగురించి స్థానిక పోలీసుపటేల్ గారు పోలీసుశాఖవారికి విచారణ జరుపమని ఈవరకే ప్రకటించిరి. ఈ విషయమున తగిన చర్య తీసుకొనవలసినదని కోరుచున్నాము.

ఇట్లే మహబూబునగర్ జిల్లాలో దొంగతనములు పెరుగుచున్నవని తెలియుచున్నది.

ఈకాలములో రాజులిట్లు ఉన్నారా?

> కిం నకు మూఢం ....
> కిం నాధోప్యాకృత....
> న భక్ష్యాభక్ష్య....
> నోర్నాత్యాగ్యాలయతా....

"గోడ్డుటావుతో ఏమిపని? పాలిచ్చుఆవుతో ఏమిలాభము గొడ్డుటావుభార్యవలన ఏమి ప్రయోజనము? ప్రజలను రక్షించని రాజువల్ల ఏమిప్రయోజనము?" అని భారతీపర్వము ప్రశ్నించినది. ఇది రాజును పూజించవలెనన్న మాటయేనా? పూర్వహిందూరాజులు సగర్వంగా ఇట్లు చెప్పిరి.

> "న మే స్తేనో జనపదే న కదర్యో న మద్యపః
> నానాహితాగ్నిర్నావిద్వాన్ న స్వైరీ స్వైరిణీ కుతః"

"నారాజ్యములో దొంగ ఒకడునున్నూలేడు పిసినిగొట్టులేడు, త్రాగుబోతులేడు, అనాహితాగ్నిలేడు, చదువురానివాడులేడు, వ్యభిచారియులేడు" ఈకాలములో ఏరాజైన నిట్లనగలడు? ఆకాలములో అట్టిరాజులుండెదరని యూదేశం కాలమును సుస్థిరంగా అరిదితె కాలమున హెచ్చుగా చెప్పుకొనుచున్నారు. జనకమహారాజు పరిపాలించిన హిందువుల ఇతిహాసాలలో ప్రఖ్యాతము. కావున హిందువులు రాజులను దేవుడనలేదు. దేవుని అవతారమనలేదు. రాజులను పూజించలేదు— పైగా రాజులే ఋషులను, మునులను విజ్ఞానవంతులను పూజించిరి. మహాప్రాచీన హిందువులలో రాజు ప్రజాపతిని ప్రజలు స్వయముగా ఎన్నుకొనెడివారు. వేదములలో రాజును ఎన్నుకొనుట గురించి విపులముగా కలదు. ఆశ్చర్యము కలిగించునట్లుగా గౌరవించిరి... హిందువులు పూర్వము ప్రజలకు... ఖిలాఫతు రాజ్యము నుండి... అనుచు రాజు పదవి ప్రజలచే ఎన్నుకొనబడినది. మొన్నటి ఇస్లాం... సర్వసంపదలను సముపార్జించుటకై మాత్రమే పదవిలో ఉండవలెనని చెప్పుచున్నది.

మౌల్వీగారు ప్రకటించిన కొన్ని భావాలలో ఒకటిరెండు విషయాలు మాత్రము తోచినవి కావున మాకు నచ్చినవి చర్చింపబడినవి.

ఆత్రాపుబల్లా తాలూకా జిల్లాల సానిక కమిటీసభ్యుల సమావేశము

ఈ సమావేశము ౧౫వ తేదిన శ్రీ ... రెడ్డిగారి భవనమునందు జరిగెను. ఉపాధ్యక్షులగు శ్రీ ... నారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. సమావేశములో ౩౦ గురు సభ్యులు పాల్గొనిరి. ఎన్నికలఫలితములు జిల్లా కమిటీకి పంపబడిన కల్లు గ్రామ కమిటీ సభ్యులుగూడ పాల్గొనినారు.

ప్రప్రథమమున శ్రీ మాతాజీ కస్తూరిబాయిగారి యొక్క పరలోకప్రాప్తిని గురించి విచారప్రకటనము చేసిరి. తర్వాత శ్రీ వరకాంతము గోపాలరెడ్డిగారి సతీమృతికై విచారమును తెలిపిరి.

గుమ్మగల్లు గ్రామకమిటీ ఎన్నికలు సరియైన కేసులలో జరిపినారట కాని ఫలితములు జిల్లా కమిటీ కార్యాలయమునకు అందలేదు. ఆయనను ఆ కమిటీసభ్యులను ఈ సమావేశములో పాల్గొనుటకు అవకాశమివ్వవలెనని శ్రీ రామినారాయణరెడ్డిగారు అనిరి. ఈ సందర్భమున నిర్ణయించవలసిన అధికారము జిల్లా కమిటీకే యున్నదనియు, కొనసాగవలెనని... తీసుకొనియు, ఈ సమావేశము ఎన్నికలలో వారిని సభ్యులుగా చేర్చిన అధికారము జిల్లా కమిటీకి కలదని శ్రీ ... రెడ్డిగారు తెలిపిరి. దీనిపై సుదీర్ఘ చర్చ జరిగెను.

తీర్మానముల కార్యక్రమము... "ఆంధ్రమహాసభ" పుస్తకము ... ప్రచారము... శ్రీ యుత వి. పి. ... గారు "కాంగ్రెసుకాదు... సమావేశములో" ... 'ఆంధ్రమహాసభ' జిల్లా కమిటీ ... నియమించునట్లు శ్రీ ... రెడ్డిగారు ప్రతిపాదించిరి. సమావేశమంతయు ఆమోదించెను.

తీర్మానములు: "ఆంధ్రమహాసభ" జిల్లా కమిటీ ... సమావేశము ... శ్రీ ... రెడ్డిగారు ... తీర్మానము...

శ్రీయుత కొండా వెంకటరెడ్డిగారు ఆ ప్రతిపాదనను బలపరచిరి. అధ్యక్షులు దానిని ఆమోదించిరి. ... శ్రీయుత ... రెడ్డిగారు ... ఈ తీర్మానము ... సమావేశము ముగిసెను.

సమ్మతించియున్నారు, జాతీయవాదులు, జాతీయవాదులు ... సమ్మతము ... తాలూకాలో ... సభ్యుల కలిసియే ... నిర్ణయించబడినది.

తర్వాత శ్రీయుత బి. రంగారావుగారు తీర్మానము ప్రవేశపెట్టిరి. ... శ్రీయుత వి. ... గారు, శ్రీయుత కొండా ... రెడ్డిగారు బలపరచిరి. శ్రీయుత ... గారు ... ప్రతిపాదించిరి. ... ఆమోదించబడెను.

జాతీయవాదుల ఐక్యతకై ... ఆంధ్రమహాసభ ... సమావేశము ... ప్రతిపాదించబడెను. ... శ్రీ రామినారాయణరెడ్డిగారు ... సంఘము ... ప్రజలకు ... నాయకులు ... చర్చలు జరిగెను.

ఈ సందర్భమున ... శ్రీ ... గారు "ప్రతిపాదన" ... "ఆంధ్రమహాసభ" ... జిల్లా కమిటీలో ఒక ... ప్రతిపాదించిరి ... అంగీకరించిరి.

సమావేశము ముగియుటకు ముందు శ్రీ బి. రంగారావుగారు ... వందనసమర్పణ చేసిరి. ... శ్రీయుత ... గారు ... "ఆంధ్రమహాసభ జయము" అని నినాదములతో సభ ముగిసెను.

నల్లగొండ జిల్లా కాన్ఫరెన్సు

రైతులకు సూచన

కొన్ని సంవత్సరముల నుండి మన మ. ఘ. నిజాం గారి రాజ్యపు రైతుల హితముగోరి జిల్లాలలో ప్రజల సహాయకరమునకు అనుకూలమైన తేపనిగా (?) ప్రతియేడు రెండు దినములు ప్రభుత్వపు ఉన్నతోద్యోగులు జిల్లా సభలను ఏటేటా జరుపుట చూచియున్నాము. ఇట్టి సభలు కేవలము రైతులకు సహాయము నొసగుటకే యని మన మెరుగవలెను. అయితే యిట్టి సభల యొక్క ఆశ్యమేమి! వాటిలో నేమి చర్చలు జరుగుచున్నవి మరియు పేద రైతుల కట్టి లాభము కలుగుచున్నది కొంత విచారింతము. [illegible] ... పాడి పశువులను వృద్ధి చేయుటకు, భూమిని సరిగా సాగు చేయుటకు ... ప్రభుత్వము వారు ... రైతుల సౌకర్యములను కలిగించుటయే యిట్టి వార్షిక సభల లక్ష్యము. సభలలో జరుగు కార్యక్రమము ... అధ్యక్షపీఠ మలంకరించుదురు, వారిచుట్టు ఆయాజిల్లా యొక్క ఉన్నతోద్యోగులు అనగా ఇలాకేదారులు ... "మిరాత్ కాలీదార్ తిబాబత్" మనుష్యులను (పశువులను చికిత్స చేయువారు) ... (సర్కారు ...) ఆసీనులై యుందురు. ఇట్టి ప్రముఖుల కార్యాలయము సభ జరిపించుట ... [illegible]

[illegible]

ఇట్లు
అల్. కె. వాసుదేవ మొదల్యారు
౧౩-౩-౫౩

ఎన్నికలు

కరీంనగరం ౧౫-౩-౫౩ఫ.

ఖుర్దాదు ౧౩౫౩ఫ. సాయంత్రము ౪ గంటలకు కరీంనగరం ఆంధ్రమహాసభ జిల్లాసంఘము క్రొత్త ఎన్నికలకై మరియు (౧౧) వ ఆంధ్రమహాసభ ప్రతినిధుల ఎన్నికలకై జిల్లాసంఘ అధిపత్యము స్థానిక సంఘముల సమిష్టి సమావేశము కరీంనగరంలో ప్రభాకర రావుగారి గృహమున ... రెడ్డిగారి అధ్యక్షతలో ప్రారంభమై క్రొత్త జిల్లాసంఘము నెన్నుకొనిరి. జిల్లాసంఘం ఎన్నికలు జరిగిన తొమ్మిది గంటలకు సమావేశము ఆంధ్ర మహాసభ ప్రతినిధుల ఎన్నికలు జిల్లాసభ్య త్యాగిబట్టి (౧౫౨) మంది ప్రతినిధుల నెన్నుకొని రాత్రి ౧౧ గంటలకు సమావేశము ముగింపబడెను.

కరీంనగరం జిల్లాలో ఈ క్రింది స్థలములలో ఆం. మ. స. స్థానిక సంఘాలు ఎన్నికలు జరిగెను. ౧సిరిసిల్లా తాలూకాసంఘం. ... గ్రామ సంఘం ... గ్రామసంఘం ... గ్రామసంఘం ... గ్రామసంఘం ... గ్రామసంఘం

మొత్తం తొసంఘాలు ... పద్ధతినను రించిస్థాపించ బడెను.

హెచ్చరిక:—

ఒక విచిత్రమైన వ్యక్తి కరీంనగరంజిల్లా లోని కొన్ని తాలూకాలయందు గ్రామాలలో తిరుగుచు తాను ... రెడ్డినని చెప్పి కొందరు ప్రజలను మోసగించుచు ... [illegible]

ప్రభాకరరావు

తాలూకా ఆంధ్రజనసంఘం

ఆహార పదార్థాలు 3 నెలలకన్న ఎక్కువ ఉంచుకోకూడదా?

[illegible]

కా॥ మెదక జి. యస్. గుప్త

[illegible]

౧౧వ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

భువనగిరి:- ఈనాడు శ్రీ రావి నారాయణరెడ్డి మన్నగువారు ... తాలూకా ... మహాసభా ప్రదర్శనశాలలు, ప్రతినిధుల క్యాంపులు, పాయఖానాలు మొదలగునవి జరుపుటకు నిశ్చయించబడినది. నిర్ణయించబడిన స్థలంలో విశాలమైన మూడు పెద్ద బావులున్నవి. భోజనవసతులు, వంటశాలలు, పెండాలను నిర్మించుననే మామిడి తోపునందు జరుపబడును.

ఆహ్వానసంఘ కార్యకర్తలు అన్ని ప్రాంతాలనుండి విరాళములు ప్రోగుచేసి పంపుచున్నారు. ఈవరకు ఆహ్వానసంఘ కార్యాలయమునకు ... చేరినవి. ... మొత్తం రు ౧౫౦౦౦ ... మహాసభను జయప్రదంగా జరుపుటకు ఆహ్వానసంఘము నిశ్చయించినారు.

మహాసభ నిర్ణయించిన ప్రకారం ఈసంవత్సరము ... జరగాలని ఆశిస్తూ, నా ... అన్ని ప్రాంతములనుండి ... రావలయునని కోరుచున్నది.

ఆహ్వానసంఘ కార్యాలయ
కార్యదర్శి

తాలూకా ఆంధ్రజనసంఘం

మెదక, ౧౬-౩-౫౩

దంపు ౧౫ బుధవారము సాయంత్రము ౩ గంటలకు ... శ్రీ. యం. బుచ్చిరెడ్డిగారి అధ్యక్షతన ... [illegible]

జి. యస్. గుప్త
మెదకుజిల్లా ఆంధ్రకమిటీ కార్యదర్శి

"హస్తా మిజాజ్ పత్రిక"

[illegible]

ఆంధ్రవిజ్ఞాన ప్రకాశినీ గ్రంధనిలయము

సూర్యాపేట నైజాం.

సూర్యాపేట ౧౬-౨-౫౩ఫ,

శ్రీయుత బాపురెడ్డి రావుగారు, ౧౩-౨-౫౩ తేదీనాటి సమావేశములో స్థానిక ఆంధ్ర విజ్ఞాన ప్రకాశినీ గ్రంథనిలయ ఎన్నికలగురించి ఒకప్రకటన చేసినారు.

గడచిన అజార్ నెలలోనే జరుగ వలసిన ఎన్నికలు, వీకారణముల ఆలస్యం, శ్రీరామకృష్ణ రావుగారికి తెలియక పోలేదు. ఎన్నికలలోపల గ్రంధాలయ గత తొలివరకు నూతనభవన నిర్మాణనిధి వసూలుకూడ జయప్రదముగ సలుప బద్ధకంకణులైన, పూజ్య శ్రీఅధ్యక్షులు, కొన్ని యిబ్బందుల వలన,యీ ౫-౬ మాసముల నుండి, స్థానాంతరమున నుండుటయే ,యీ ఆలస్యము నకు కారణము, శ్రీవారు ఈనెల ౧౫వ తేదీనను అలో, వచ్చిన వెంటనే తప్పక ఎన్నికలు జరుగగలవు.

నూతన ఎన్నికలు జరుగక పోవుటచే సభ్యుల లోకరు తొందరపడి ప్రకటించిరని మా సోదరుడు నిట్టూర్పుబిడుచు చున్నాడు. వారిట్టి శుష్కవాదము చూపుటకన్న, గ్రంథాలయ మునకు యున్న ౧౩-మాసముల చందాను చెల్లించి,సంస్థపై తమకున్న యదార్థ ఆదరణను లోకిని తెలియచేసికొందురు గావుత.

విశ్వనాథ శర్మ.
గ్రంథాలయ కార్యదర్శి

ఎన్నికలు

సిరిసిల్ల

౩౦-౬-౫౩ నాడు సిరిసిల్లతాలూకా లో చేరినమానికే పల్లిగ్రామ సంఘపు ఎన్నికలు జరిగినవి. అదేరోజు ఎవరగట్టె గ్రామసంఘపు ఎన్నికలు జరిగినవి.

౩౦-౬-౫౩ నాడురాత్రి బండపల్లి గ్రామసంఘపు ప్రాథమిక సభ్యులసమిష్టి సమావేశము జరిగి నూతన సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనిరి. ౩౦-౬-౫౩ నాడు సిరిసిల్లతాలూక లోచేరినసుబ్బరుకు గ్రామసంఘము ఎన్నుకొనబడినది.

౨-౭-౫౩ నాడు ననకర్తి గ్రామసంఘపు ఎన్నిక లు జరిగినవి.

౨-౭-౫౩ నాడుసిరిసిల్లతాలూకా ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యుల సమావేశము జరిగి నూతన సంవత్సరమునకు గాను కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనబడినది.

౧౫ ఖుర్దాదు ౧౩౫౩ఫ. మెదక అబీదాబాదు జిల్లాయొక్క ఆంధ్రమహాసభ స్థానిక కమిటీల సమిష్టి సమావేశమున ను (౧౬) ప్రతినిధులు మరియు (౩౫) జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకో బడ్డారు.

S.N. Publisher)

ప్రభుత్వబాలికా పాఠశాల

(స్వ.వి.) మహబూబ్ నగరం ౨౧—౪.౪౪

ఇచ్చటిహిందూబాలికలకు ఆంధ్రభాషలో మాధ్యమిక పాఠశాలమాత్రమున్నది. మహమ్మదీయ బాలికలకు ఏనిమిదవ క్లాసువఱకు కూడా వున్నది కాని ఉన్నతపాఠశాలాగామార్గే ప్రయత్నము కూడ జరుగుచున్నది ఇచ్చట మిడిల్ క్లాసులో ఉత్తీర్ణులైనవారు నగరమునకు వెళ్లి ఆంధ్రభాషలో చదువవలసియుంటుంది. వీరికి ఆంధ్రేతరబాలికలకు ఏనిమిదవ క్లాసు నియమింపబడినచో తెలుగు కలిగిన ప్రాముఖ్యత ఇచ్చి ఆంధ్రబాలికలకు ఏనిమిదవతరగతి స్థాపించు టవసరము. బీదబాలికలు నగరవ్యయములు భరించి చదువుకొనుట కష్టము గాన వారిసౌకర్యార్థమై ఇచ్చటనే ఉన్నతపాఠశాలవఱకు కూడ తెలుగుభాషలో చదివించు ఏర్పాట్లు చేయవలెయును.

బెజవాడలో తమ పూర్వపురుషులచే సంపాదింపబడినదై యనుభవములోనున్న ఇనాంభూమి యొక్క సర్వహక్కులు తమవేయని పండిత శ్రీనివాసులను వీరభద్రశర్మగారు బెజవాడ సబ్ జడ్జి కోర్టులోను కృష్ణా జిల్లా కోర్టులోను దావా వేసి అట్టి హక్కులను పొందిరి. ఐనప్పటికి మద్రాసు రివిన్యూ బోర్డువారి తరఫున వచ్చిన ట్రస్టీలు సదరుభూమి దేవాదాయమనియు సార్వజనికమనియు మద్రాసు హైకోర్టులో రెండు అప్పీలును చేసి గెలిచిరి. ఈదావమును జస్టిస్ వి. సోమయ్యగారు కూలంకషముగా విమర్శించి పనను అస్తియు మఠమును శర్మగారి సొంత(పర్సనల్)ఆస్తియనియు బోర్డువారి యాజమాన్య పరిమైనది కాదనియు ౧౯. ౪ ౧౯౪౪ తేదిని నిర్ణయించి తమన్యాయ పాండిత్యమును వెల్లడించినారు. ఈవ్యాజ్యము ఐదు వత్సరముల నుండి నడచుచుండెను. మతసంస్థలు ఇనాము దారులు మహమ్మదీయ బోర్డువారు జరుపుచున్న చర్యలకు ఈ దావా తీర్పు ఒక దెబ్బయని చెప్పవలసియున్నది.

కూలీలవిచారణ సమితి

హైదరాబాదు ప్రభుత్వమువారొక కూలీల విచారణసమితి నేర్పాటు చేసినారు. రామచంద్రనాయుడుగారు ఆ. ఎ. ఖురేషీగారును హబీబుర్రహిమాన్ గారును అధ్యక్షులు వీరి ముఖ్యపని యేమనగా — రాష్ట్రము కూలీలకూలీ ఆదాయము పనులయందు స్థితిగతులు, పెట్టుబడిదారులు పరిశ్రమాలయములలో పనిచేసే వారికిచ్చే గ్రహాపాట్లు, ఇతరవిషయములన్నిటిని కూడా విచారింతురు.

గానసభ

హైదరాబాదు మిడిల్ సంఘమువారి యాజమాన్యమున, శ్రీ యన్. వి. ఎ. కాలేజిలో ౨౮-౪-౪౪ శుక్రవారము సాయంత్రము ౫-౩౦ లకు శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారు అనుకూలునైన వాద్యములతో గానము చేయుదురు. టిక్కెట్లద్వారా ప్రవేశము. (రు. ౧-౦-౦) గానశ్రోతలకు ఆహ్వానము.

శ్రీ వేమన ఆంధ్రభాషానిలయము,

నాంపల్లి

౨౮-౪-౧౩౫౩ ఫ సాయంత్రం నిలయము వార్షికోత్సవము జరుగును. వ్యాసములు. ప్రభావతి శ్రీ డి. రామారావుగారు పాల్గొనుటకు ఆహ్వానము. శ్రీ కె. అచ్యుతరావుగారు యోగసభను ప్రదర్శన చేయుదురు

నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ

స్థాయిసంఘ సభ

౧౧ వ ఆంధ్రమహాసభాధ్యక్షపదవికై క్రింది వారు ప్రతిపాదింపబడిరి.

౧. శ్రీయుత బద్దం ఎల్లారెడ్డి గారు కరీంనగరుజిల్లా (ప్రతినిధి) (కమ్యూనిస్టు అభ్యర్థిగా)

౨. శ్రీయుత రావినారాయణరెడ్డిగారు ఆ నల్గొండ జిల్లా ప్రతినిధి

ఉపసంహరించుకొనుటకు ౧౦ రోజుల వ్యవధి (౨౦) న మధ్యాహ్నమువరకు ఇవ్వబడినది. ఈ కాలములోపున ఎవ్వరును ఉపసంహరించుకొనకపోతే ఈ ఇద్దరి అభ్యర్థుల పేర్లను పోటీకై ప్రకటించబడును.

సుల్తాన్ బజారు స్థాయిసంఘ కార్యాలయము ౧౯-౪-౧౩౫౩ } యం. రామచంద్రరావు, కార్యదర్శి

విశ్వాసమును కలిగించు

అంకెలు, అంకెలు

ఇరువదిమూడవ త్రైవార్షిక వాల్యుయేషన్ నివేదికనుండి వ్యక్తమగునదేమన

మృత్యుసంఖ్య దలితగ్గదల —

— వ్యయముల తగ్గింపు

మూడు సంవత్సరములకు నికరలాభము రు. 1,50,88,097

కంపెనీ చెల్లింపవలసిన మొత్తములపై మిగిలినది 3

నిరుడు వడ్డీ లెక్క చేసిన తరువాత

పాలసీదారులకు బోనసులు అందువల్ల రు. 54 లక్షల ధికము

ప్రకటింపబడిన బోనసులు } పూర్తి జీవితపాలసీలపై ప్రతివెయ్యికి రు.12-8-0 సంవత్సరమునకు; ఎండోమెంటు పాలసీలపై ప్రతివెయ్యి 3 సంవత్సరములకు

ఓరియంటలు

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

ఇండియాలో స్థాపన 1874 — హెడ్ ఆఫీసు, బొంబాయి.

ది హైదరాబాదు కోఆపరేటివ్ డొమినియన్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితము (నిజాంరాష్ట్రమునకు కేంద్రసహకారిబ్యాంకు) మార్చి 1918

కార్యస్థానము: — షాహెరాహ్ ఉస్మాని హైదరాబాదు. దక్కను. ఫోను. 2810

అధ్యక్షులు. దివాన్ బహదూర్ యస్. అరవముదయ్యంగారు. బి. ఎ. బి. యల్. యం. బి ఇ. ఉపాధ్యక్షులు. నజీర్ మీర్జాగారు. యం. ఎ. (కాంటబ్) సి.ఎ. (లండన్)

విలువైనట్టి మీ వస్తువులను భద్రముగా యుంచవలసిన నగితాలు అగ్నివల్ల చోరులవల్ల భయమునేని మా స్ట్రాంగ్ రూములో ఉంచండి

ప్రజలనుండి సీలుచేసిన పెట్టెలలో విలువైన వస్తువులు, సెక్యూరిటీలు మరియు ఇతర ముఖ్యపత్రాలు భద్రముగాయుంచి సరసమైన చార్జీలపై బ్యాంకు వారు తీసుకొని డివిడెండులు వసూలు చేయుచుందురు.

అన్ని రకముల బ్యాంకు వ్యవహారములు జరుగును.

పూర్తివివరములకు దయచేసి వ్రాయుండి — ఆర్. రాఘవాచారి, తా. మేనేజరు.

హైదరాబాదులో ఇదియే మొదటి ప్రదర్శనము

ప్రతిరోజు రెండు ఆటలు — 1వ ఆట గం. 6-30 2వ ఆట గం. 10.

శుక్రవారము 14-4-44 నుండి

ఫేమస్ ఫిలింస్ వారి తెలుగు చిత్రం


శ్రీ ప్రహ్లాద

తారలు } కాంతకుమారి, భానుమతి, వేదాంతం, ... సుబ్బయ్య...

అగ్రహారం ...

ఇండియాలో టీ అభివృద్ధి

ఇండియా స్వంతం దేనికి కొంటుంది



ఇండియా టీ

ప్రపంచమంతటిలో ప్రముఖ పానీయము

ఇండియాటీ లలో శ్రేష్ఠమైనవి

LIPTONS — LIPTONS TEA

ఉత్సాహము సౌఖ్యము కలుగజేయును

ఆకుపచ్చ లైట్ లేబిల్ మరియు

శ్రీ గణపతి ఔషధాలయ:

వేటపాలెము, గుంటూరు జిల్లా — బ్రాంచి. చీరాల.

శాస్త్రోక్తముగాను, నమ్మకముగాను, అనుభవపూర్వకముగాను తయారు చేయబడిన, సమస్త ఆయుర్వేదఔషధములు ... సరసమైన ధరలకు లభించును. ప్రతి పూటకి ... వివరములకు నేడే వ్రాయుడు.

డా॥ పూట్ల పాపయ్య

వ్యవసాయ సహాయ యొప్పులు

హిందూదేశపుయేదేని ఒక వ్యవసాయ కాలేజి యొక్క డిగ్రీని పొందుటకు సైన్సుతో యింటరుమీడియెటు పరీక్ష నగ్గిన వారును, యింగ్లీషు ఉర్దూ భాషతో బాగాపరిచయము కలవారును ౧౮ నుండి ౨౫ సంవత్సరములలోగా వయస్సుయున్న ముల్కీలనుండి స్కాలరుషిప్పులకై దరఖాస్తులను కోరబడినవి. ప్రస్తుతం స్కాలరుషిప్పు మొత్తము నెలకు బి. ఎ. రూ.౫౦/-. వ్యావసాయ ఫేజు విద్యార్థులతరపున ప్రభుత్వము వేరుగా చెల్లించెదరు.

దరఖాస్తు ఫారములు నిబంధనములు వ్యవసాయ శాఖ జరాత్ (రిసెర్చ్)వారి వద్దనుండి పొందగలరు. దరఖాస్తులు పూర్తిచేసి నాజింసాహెబు జిరాత్ (రిసెర్చ్)హైదర్ గూడ హైదరాబాదు దక్కను ... (ఏప్రిల్ ౧౯౪౪) తారీఖులోపున పంపవలెను.

చందా వివరాలు
సంవత్సరము చందా 8 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-00-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా ... కల్దారు
విడి ప్రతిక 0-1-3
పాత ప్రతిక కు ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

Vol. 18 — No 96 Published every Monday and Thursday. Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominionns
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

2—4—1944

ఆంధ్ర విద్యాలయము

" సర్వేషామేవ దానానాం, విద్యాదానం విశిష్యతే "

ద్రవ్య సహాయమునకై విజ్ఞప్తి

హైదరాబాదులో ఆంధ్ర విద్యార్థులకు కేంద్రవిద్యాలయ మొకటి యవసరమని చాలకాలము క్రిందనే భావించి ద్వితీయాంధ్ర మహాసభ (ఎర్రరం) లో అట్టి సంస్థను త్వరలో స్థాపించవలయునను తీర్మానము అంగీకరింపబడెను. తరువాత ఆవిషయమున కొన్ని ప్రయత్నములు జరిగినవి. కాని ఫలితము లభించనందున, 10 ఖుర్దాదు 1353 ఫసలీ తారణ సం॥ చైత్ర బ. 5 శుక్రవారమునాడు రెడ్డి వసతిగృహములో, 25 మంది ఆంధ్రప్రముఖులు శ్రీ రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ బి.ఇ. గారి అధిపత్యములో ఒకసమాలోచనసభజరిపి ఆంధ్రవిద్యాలయమను పేరుతో ఒక మాధ్యమిక పాఠశాలను అమర్దాదు 1353 ఫ.లో నగరములో ప్రారంభించుటకు తీర్మానించిరి. వివరముల సిద్ధపరచుటకై ఆనాడు ఏర్పరుపబడిన ఉపసమితివారు ఈవిషయమున అవసరమగు సమాచారముల సంగ్రహించిరి. మరల 18 ఖుర్దాదు 1353 ఫ నాడు శ్రీ రాజాబహద్దరుగారి అధిపత్యమున (52) సభ్యులుకూడి తుది నిర్ణయముచేసిరి. నియమముల నంగీకరించి పాలక సంఘసభ్యుల నెన్నుకొని వారికి సర్వాధి కారముల నొసగిరి. మొదటి సభనాడే ఈ సంస్థకొరకు నాల్గువేలరూపాయిలు వాగ్దత్తములైనవి. రెండవ సభనాటికి అందుకొంత ద్రవ్యమును గ్రహింపబడినది. ఇదిచాల ప్రోత్సాహకరమైనవిషయము.

పైనిశ్చయాను సారముగా రాబోవు అమర్దాదు నెలలో హైదరాబాదు నగరమున తగినచోట మాధ్యమిక పాఠశాలను స్థాపింపనున్నాము ఆంధ్రులపైనవారి బాలురవిద్యపైన వారియభ్యుదయముపైన అభిమానము కలవారందరు శక్తికొలది ద్రవ్యసహాయముచేసియు తమ బంధుమిత్రులందరితో చేయించియు తోడ్పడుట ధర్మమైయున్నది. ఈ సహాయము (1) ఒక్కసారే పెద్ద మొత్తముల విరాళముల రూపమునగాని (2) వార్షికవిరాళముల గాని (3) నెలచందా పద్ధతిని గాని వీనిలో ఒకటికంటె ఎక్కువ పద్ధతులతోగాని ఉండవచ్చును. కొద్దిమొత్తములు ఒకసారి మాత్రమిచ్చు వారిఉపయోగము కొరకు మూడు అచ్చురసీదులు రూ-1 వి. రూ 3 వి. రూ.5 వి. పాలకసంఘముయొక్క అధ్యక్షుని పేరుతోను కార్యదర్శి సంతకముతోను సిద్ధముచేయించియున్నాము. వీనిని తీసికొని పైకమిచ్చి ఎందరైనను ద్రవ్యసహాయమొనర్చి మొట్టమొదటిదగు నీయాంధ్ర విద్యాలయముపై తమకుగల అభిమానమును ప్రకటించుట కార్యకర్తలకు ప్రోత్సాహమును దేసెదరుగాక నితరులకు మంచి యుదాహరణమును కల్పించగలరు? మత, కుల సంప్రదాయ భేదములు లేక స్త్రీపురుషుల తారతమ్యముతో పనిగొనక ఆంధ్రజాతికి చెందిన ప్రతి వ్యక్తియు కార్యమునువిజయవంతమనుగా చేయుటవిధిగా భావించవలయును అప్పుడుకాని మనము కర్తవ్యము నెరవేర్చిన వారము కాజాలము. దానము లన్నిటిలోను విద్యాదానము శ్రేష్ఠమైనదని మనపెద్దలు సెలవిచ్చియున్నారు. దానిని మనము మరువకూడదని వినయపూర్వకముగా మనవిచేయుచున్నాము. ఇట్లు

పాలక సభ్యులు

అధ్యక్షుడు- శ్రీ రాజాబహద్దరు వెంకటరామరెడ్డి ఓ- బి- ఇ-	కొత్తూరు సీతయ్య
కార్యదర్శి- సురవరం ప్రతాపరెడ్డి	గోఖ్యాం వెంటయ్య
సంయుక్త కార్యదర్శి- వల్లూరి బసవరాజు	ఎం- కే- రావు
కోశాధిపతి- మాడపాటి హనుమంతరావు	ఆర్. దామోదరరెడ్డి
సభ్యులు- కొండా వెంకటరంగారెడ్డి	[illegible]
	[illegible]

రైలు నాపి దోచుకొన్నారు

[illegible] ఏప్రిల్ నాడు బెంగాల్ అసాం రైల్వేలో భైరవబజార్ మరియు కనియార్ బార్ స్టేషన్లమధ్య [illegible] రైలు [illegible] దోచుకొన్నారు. అందులో ఒక [illegible] రైల్వేవారి ఖజానా పెట్టెను [illegible] పోయిరి. దానిలో చాలా ధనమున్నదట.

ఆడపిల్లలకు ఒడిపీడ యులేదు

[illegible]

కోహిమా రక్షింపబడది

కోహిమానుండి దిమాపూర్ వరకున్న రోడ్డు జపానువారి హస్తగతమయ్యె సూచనలు గతవారము దినములనుండియుండెను కాని ప్రస్తుతము ఆ కొండకొండ కొంచెము శత్రు [illegible] కొంత మాపై కశత్రువు [illegible] ప్రదేశము నుండి వెనుకకు తరిమివేయబడి, కోహిమాయందు చుట్టుముట్టబడియున్న మనసైనికదళముకు పరిరక్షణ చేయబడినవి. ఇక ఆ పట్టణము శత్రువశమయ్యెటువంటి [illegible]. దీమాపూర్ వద్ద యుద్ధము జరుగుచునేయున్నది. అరకాన్ రంగములో జపానుసేనల సంచలనము కొంచెమధికమయ్యెను కాని చాలానష్టపడి వాకేమియు పురోగమనము చేయజాలక పోయిరి.

ఇంఫాల్ చుట్టుయున్న గుట్టలలో జపాను చిల్లరసైన్యాలు అచ్చటచ్చట చేరియున్నవి. కాని ఇంఫాల్ నగరపు మనసైన్యములు ఆరునెలల వరకు గూడ బయటినుండి ఏసహాయము రాకున్నను శత్రువును ప్రతిఘటించగల ఏర్పాట్లు ముందుగానే చేయబడియున్నవి. జాసపై శత్రువులు దాడిచేయ [illegible] ఇంఫాల్ నుండియు [illegible] శత్రురహితము చేయబడినది. ఇచ్చట వారికి గొప్పనష్టము గూడా కలిగినది.

ఇటలీ రంగము

ఏడియాటిక్ ప్రాంతములలో జర్మను సైన్యాలకును, ఎనవదళపు ఇండియాయోధులకును గత [illegible] దినములనుండిచాలాతీవ్రమైనయుద్ధములు జరుగుచున్నవి. ఆంజియో ప్రాముఖ్యప్రదేశములను పట్టుకొనుటకై జర్మనులు విమానదాడి సలిపిరి. ఈ [illegible] జరిగియుండెను. కాని విఫలమైనారు [illegible]. మార్షల్ టిటో గారి ప్రధానకార్యాలయమునుండి వచ్చినవార్తను బట్టి జర్మనులు పశ్చిమబాస్నియాయందలి ముఖ్యపట్టణమైన మర్కొంజి గ్రాడ్ ను పట్టుకొని దని [illegible] నుండి వచ్చినారని గూడా తెలియుచున్నది.

జర్మనీపైకి అమెరికను విమానములు దాడి చేయుటలో పడలికొన్ని ముఖ్యపట్టణాలపై బాంబులను వేసిన, యీ దాడులలో సుమారు 103 శత్రువిమానములు నష్టమైనట్లు తెలియుచున్నవి.

ఇటలీయందలి మిత్రమండలివిమానములు బల్గేరియాపైన, ప్లాస్టిలేనపై చాలా బాంబులను వర్షించినవి.

ని. రా. ఆంధ్ర సారస్వతసభ

నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు వర్ధమానముయొక్క ఆవదినసభ అలియాబాదలో 13 ఖుర్దాదు రెడ్డిజనసంఘ యాజమాన్యమున శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారి అధ్యక్షతన జరుపబడెను. కం, నరసింహాచార్యులుగారు పరిషత్తు చరిత్రవిషయమును తెలిపిరి. తర్వాత శ్రీ,లో. శంకరనారాయణరావుగారు పరిషత్తు అధ్యక్షులు- "నీతి గ్రంథములు" అను విషయముపై విపులముగా మాట్లాడిరి- పిదప [illegible] గారు "ముకున్దదీయ రాజుల పోషణ మున తెలుగుభాష" అనుశీర్షికపై ఉపన్యసించుచు పూర్వపు [illegible] ప్రభువులు ఆంధ్రభాషను [illegible] ఇప్పటి హైదరాబాదుప్రభుత్వము ఆంధ్ర [illegible] ఒక లక్షరూపాయిలు ఇచ్చిరని [illegible] తెలిపిరి

స్థానిక పాఠశాల బాలికలు ఒక నాటకమును మనోరంజకముగా ప్రదర్శించిరి.

అధ్యక్షులవారుపన్యసించుచు ఆంధ్రభాషయందు [illegible] ఆంధ్రాభిమానములోను [illegible] రాష్ట్రీయాంధ్రులకు కేవలము భాషాసేవకై నెలకొల్పబడిన పరిషత్తుయొక్క అవసరమును సూచించిరి.

ఒక కాంగ్రెస్ స్థాపకుని మరణం

[illegible] ఏప్రిల్ [illegible] సేలంలో [illegible] గృహమున మరణించిరి, [illegible] సంవత్సరముల [illegible] ఆంధ్రులు [illegible] అఖిల భారత కాంగ్రెసును [illegible] కాంగ్రెసుస్థాపకులలో ఒకరు, కాంగ్రెసు సమావేశము [illegible] కన్నటికి హాజరైనారు [illegible]

[illegible]